**ఎపి సైనిక్ స్కూల్లో తెలంగాణ పిల్లలకు అవకాశం ఇవ్వాలి: పొన్నం**




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

**ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కండి**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 136 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 14 మే 2025


- ☛అది మన సంప్రదాయం..విధానం కూడా
- ☛వీర సైనికులు అందరిరకీ సెల్యూట్ చేస్తున్నా
- ☛ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సింధూర్ నినాదం
- ☛యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు
- ☛ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోడీ
- ☛సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని

## ధర్మ సంస్థాపన కోసం



# ఆయుధం పట్టాల్సిందే...



**చండీఘడ్,13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచ మంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరా క్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగ మమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయు సేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని..

వివరాలు 2లో

# మా సైనికులు 11మంది మృతి చెందారు: పాక్



**ఇస్లామాబాద్,మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ జరిపిన దాడుల్లో 11 మంది సైనికులు మరణించారని పాకిస్థాన్ సైన్యం వెల్లడించింది. మరో 78 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. వీరిలో సైనికులతో పాటు ఐదుగురు ఎయిర్ ఫోర్స్ సిబ్బంది ఉన్నట్లు పాకిస్థాన్ ఆర్మీ వివరించింది. గాయపడిన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని చెప్పింది.పాకిస్థాన్ ఆర్మీ ఓ ప్రకటన విడుదల చేసింది. 40 మంది పౌరులు కూడా పలు చోట్ల జరిగిన

వివరాలు 2లో

## రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పదవులూ స్వీకరించను

- చివరి రోజు విధి నిర్వహణల అనంతరం సిజెఐ ఖన్నా వెల్లడి
- నేడు కొత్త సిజెఐగా గవాయ్ బాధ్యతలు





## కుటుంబ సమేతంగా సిఎంను కలిసిన సమాచార కమిషనర్లు

**హైదరాబాద్,13 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని సమాచార కమిషనర్లుగా నియమితులైన నలుగురు కలిశారు. వీరంతా కుటుంబ సమేతంగా కలిసి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లు తమ కుటుంబాలతో సిఎంను కలవడం విశేషం. వారికి సిఎం అభినందనలు తెలిపారు.

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

- రాజీవ్ యువ వికాసం స్కీమ్‌పై భట్టి స్పష్టం



**భద్రాద్రి, మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్‌లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ- సీఎం భట్టి క్లారిటీ- ఇచ్చారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ వికా సం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు.ఈ స్కీమ్‌కు సంబంధించి

వివరాలు 2లో

# నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను

- కెసిఆర్ ఆదేశాలు తు.చ తప్పకుండా పాటిస్తా
- కెటిఆర్‌ను పార్టీ అధ్యక్షుడిని చేసినా అనుసరిస్తా
- పార్టీ మారడం అన్న ప్రచారంలో నిజం లేదు: హరీష్



# చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

- ☛గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు
- ☛లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు



**హైదరాబాద్,మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంతరి హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతా లను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్ నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీ మణులు షాపిం గ్ చేసారు. గాజులు, ముత్యా ల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసేలా ఏర్పాట్లు- చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్

వివరాలు 2లో



అండమాన్‌ను తాకిన

# రుతు పవనాలు

- ☛భారత వాతావరణశాఖ వెల్లడి

**న్యూఢిల్లీ,13 (పిసిడబ్ల్యూ న్యూస్):** నైరుతి రుతు పవనాలు ప్రవేశించినట్లు వతావరణశాఖ శుభవార్త తెలిపింది. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికో బార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతాన్ని తాకినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. రుతు పవనాల ఆగమనంతో గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు పడుతున్నాయని పేర్కొంది. కాగా, రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులతో పాటు- దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు

వివరాలు 2లో

# ఆసుపత్రుల నిర్మాణంలో ఆలస్యం

- ☛అధికారుల తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి



**హైదరాబాద్,13 (పిసిడబ్ల్యూ న్యూస్):** సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యం అవుతుండడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. కుంటిసాకులతో నిర్మాణాలను ఆలస్యం చేయడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంట్రాక్టర్లతో పని చేయించడం కూడా రాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రిసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావే శానికి ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు వికాస్ రాజ్, హరి చందన, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సనత్ నగర్ లో ఆస్పత్రిని జూన్ 2వ తేదీన ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకున్నా.. పనులు ఎందుకు వేగంగా కొనసాగడం లేదని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఎప్పటి వరకు 5 సూపర్ స్పెషాలిటీ- ఆసుపత్రులు నిర్మాణం

వివరాలు 2లో

## మా సైనికులు 11మంది మృతి చెందారు: పాక్

(మొదటి పేజీ తరువాయి)

దాడుల్లో మృతి చెంది నట్లు పాక్ ప్రకటించింది. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా సైనిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో దాదపు 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు. అలాగే ఆ ప్రాంతంలో ఉగ్రవాదులకు సంబంధించిన మౌలిక సదుపాయాలను సైతం ధ్వంసం చేసింది. భారత్‌లోని పాకిస్థాన్ సరిహద్దునున్న రాష్ట్రాలకు చెందిన జిల్లాలపై పాకిస్థాన్ డ్రోనులు, క్షిపణులతో దాడులకు దిగింది. ఈ దాడులను భారత్ తిప్పికొట్టింది. దాదాపు నాలుగు రోజుల పాటు ఇరు దేశాల మధ్య ఉద్రిక్తల నడుమ శనివారం సాయంత్రం మే 10వ తేదీ ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించిన సంగతి తెలిసిందే.

## చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. హెరిటేజ్ వాక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, వొల్గా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

## ఉగ్రవాది అరెస్ట్ వార్త అబద్ధం: సైబర్ సెక్యూరిటీ

**హైదరాబాద్,13 (పిసిడబ్ల్యూ న్యూస్):** శంషాబాద్ విమానాశ్రయంలో ఓ ఉగ్రవాది పట్టుబడినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని సైబర్‌సెక్యూరిటీ ఖండించింది. ఇది ఫే÷– వార్త అని పేర్కొంది. ఉగ్రవాదిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకుంటున్న వీడియో చక్కర్లు కొడుతోంది. అయితే, దీనిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు స్పష్టత ఇచ్చారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది ఫేక్ వీడియో అని ఫ్యాక్ట్ చెక్ ద్వారా నిర్ధరించారు. ఇటీవల శంషాబాద్ ఎయిర్ పోర్టులో మాక్ డ్రిల్ సందర్భంగా తీసిన వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని తెలిపారు. అధికారులు ధ్రువీకరించని నకిలీ వీడియోలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తప్పుడు వీడియోలు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## ఆసుపత్రుల నిర్మాణంలో ఆలస్యం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేస్తారో టెక్నికల్ గా అంచనా వేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక, ఆసుపత్రులకు సంబంధించిన నిర్మాణ పనులను ఆర్ అండ్ బీ, వైద్య పరికారాలను వైద్యారోగ్య శాఖ ఎస్టిమేట్ వేసుకోవాలని సూచించారు. ప్రతీవారం ఆసుపత్రుల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేయాలని మంత్రి కోమటిరెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

## అండమాన్‌ను తాకిన రుతు పవనాలు

(మొదటి పేజీ తరువాయి)

అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ చెప్పు కొచ్చింది. మే 27వ తేదీ నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే ఛాన్స్ ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. కాగా, సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు అండమాన్ ను తాకుతాయి. కానీ, ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కనబడుతున్నాయి. అలా, జరిగితే 2009 తర్వాత అంచనాల కంటే ముందే రుతుపవనాలు రావడం మళ్లీ ఇప్పుడే. అప్పుడు, మే 23వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకగా.. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొనింది. ఇక, జూన్ 12వ తేదీ వరకు తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. తెలంగాణలో ఈ సారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో మరో వారం రోజుల్లో అధిక ఉష్ణోగ్రతల ప్రభావం ముగియనుంది అని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## గొంతులో మటన్ ముక్క ఇరుక్కుని మృతి

**మహబూబాబాద్,మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** గొంతులో మటన్ ముక్క ఇరుక్కొని అస్వస్థతకు గురై వృద్ధుడు మృతిచెందిన ఘటన మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తతండాలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట శివారు డీసీ తండాకు చెందిన జాటోత్ లక్ష్మణ్(68) కొత్త తండాలో దుర్గా మాత పండుగ కోసం బంధువుల ఇంటికి వచ్చాడు. భోజనం చేసే క్రమంలో ఎముక ముక్క గొంతులో ఇరుక్కోవడంతో హుటాహుటిన ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్న సమయంలో మృతిచెందాడు. లక్ష్మణ్ మృతితో డీసీ తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే...

(మొదటి పేజీ తరువాయి)

ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత్–పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపుర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. ఈ ఉదయం నేను ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారని ఎక్స్ వేదికగా మోదీ రాసుకొచ్చారు. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది.ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, ముమ్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబ సభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు– ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడాని–కై–నా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్–400 రక్షణ వ్యవస్థ కనిపించింది. ఆదంపుర్‌లోని ఎస్–400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసింది. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్తు.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పింది. ఇదంతా హేయమైన దుష్ప్రచారం అని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఎయిర్‌బేస్‌కు వెళ్లి మోదీ దాయాది తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టారు. అలాగే భద్రతాబలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ పర్యటన ద్వారా గట్టి సందేశం ఇచ్చారు.

# రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పదవులూ స్వీకరించను

**• చివరి రోజు విధి నిర్వహణల అనంతరం సిజెఐ ఖన్నా వెల్లడి • నేడు కొత్త సిజెఐగా గవాయ్ బాధ్యతలు**

**న్యూఢిల్లీ మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదవీ విరమణ తర్వాత ఎటువంటి అధికారిక పదవులను చేపట్టబోనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. సిజెఐగా సంజీవ్ ఖన్నా పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యకలాపాలు ముగిసిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖన్నా మాట్లాడుతూ పదవీ విరమణ తర్వాత ఎటువంటి అధికారిక పదవులను చేపట్టబోనని స్పష్టం చేశారు.న్యాయవ్యవస్థలో ఏదైనా చేయాలని అనుకొంటున్నట్లు చెప్పారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. కాగా హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు కనుగొనడంపై మీడియా ప్రతినిధులు అడిగిన ఒక ప్రశ్నకు సిన్హా సమాధానమిస్తూ. న్యాయవ్యవస్థ ఆలోచన నిర్ణయాత్మకం, న్యాయనిర్ణేతగా ఉండాలని అన్నారు. 'మేము ప్లస్, మైనస్‌లు అన్నీ పరిశీలిస్తాం.ఆ తర్వాత హేతుబద్ధంగా అన్ని అంశాలను ఆలోచిస్తాం. అవన్నీ సరయిన నిర్ణయం తీసుకోవడానికి తోడ్పడతాయి' అని అన్నారు.భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా 2024 ఏప్రిల్ 11న బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి హెచ్ఆర్ ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయినఖన్నా తదుపరి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2019 జనవరి 19న సుప్రీంకోర్టు జడ్జిగా, నవంబర్ 11న సిజెఐగా బాధ్యతలు చేపట్టారు.**నేడు కొత్త సిజెఐగా గవాయ్ ప్రమాణం...** కాగా భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బిఆర్ గవాయ్ బుధవారం (14న) బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నూతన సిజెఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియా



రిటీ పరంగా తన తర్వాతి స్థానంలో ఉన్న గవాయ్ పేరును ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి ఖన్నా గతంలో సిఫార్సు చేయగా కేంద్రం ఆమోదం తెలిపింది. 6 నెలలుకు పైగా సిజెఐ పదవిలో కొనసాగనున్న గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు.

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)

మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికెందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు. మంగళ వారం భద్రాద్రి కొతగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్ భారత దేశంలోనే ఎక్కడ లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఒక వరం లాంటిదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు. గత పది సంవత్సరాలు తెలంగాణ యువత నిరాశ నిస్పృహల్లో బతికిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించామని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు– ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.

## ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కండి

**• వరంగల్నేతలకు కెటిఆర్ పిలుపు**

**హైదరాబాద్,మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించండి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో నిర్వహించిన కీలక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. వాగు దాటే దాక ఓడ మల్లన్న.. వాగు దాటినంక బోడి మల్లన్న అన్నట్టు– రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన ఉందన్నారు. వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైంది.. కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఎదుదుర్కొం టుందని కేటీఆర్ తెలిపారు. అయితే, రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతంగా పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతుందని కేటీ–ఆర్ పేర్కొన్నారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో నెలకున్న సమస్యలను ప్రజలకు తెలిసేలా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని కేటీ–ఆర్ వెల్లడించారు.



## నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను

**• కెసిఆర్ ఆదేశాలు తు.చ తప్పకుండా పాటిస్తా**

**• కెటిఆర్‌ను పార్టీ అధ్యక్షుడిని చేసినా అనుసరిస్తా**

**• పార్టీ మారడం అన్న ప్రచారంలో నిజం లేదు: హరీష్**



**హైదరాబాద్,మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారాసలో ఎలాంటి విభేదాలు లేవని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. కేసీఆర్ తర్వాత కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా. గతంలో కూడా ఈ అంశంపై చాలాసార్లు స్పష్టత ఇచ్చా. కార్యకర్తగా కేసీఆర్, పార్టీ ఆదేశాలను పూర్తిగా పాటిస్తా. కేసీఆర్ నిర్ణయాలకు పూర్తిగా కట్టుబడి ఉంటానని హరీశ్‌రావు స్పష్టం చేశారు.కార్యకర్తగా మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్టు– సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ఈ మేరకు హరీష్ రావు మాట్లాడుతూ.. కెసిఆర్ మా అధ్యక్షుడు.. ఆయన చెప్పింది నేను తూ.చా. తప్పకుండా పాటిస్తానని అన్నారు. ఈ మాట తాను ఇప్పటికే చాలా సార్లు చెప్పానని.. ఎన్ని సార్లు అడిగిన ఇదే చెప్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కెటిఆర్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే.. తప్పకుండా స్వాగతిస్తానని చెప్పారు. ఒక కార్యకర్తగా పార్టీ నిర్ణయాన్ని, కెసిఆర్ నిర్ణయాన్ని ఎప్పుడు శిరసావహిస్తానని హరీష్ రావు క్లారిటీ– ఇచ్చారు.

## ఎపి సైనిక్ స్కూల్లో తెలంగాణ పిల్లలకు అవకాశం ఇవ్వాలి: పొన్నం



**హైదరాబాద్, 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు– చేసే వరకు ఏపీలో తెలంగాణ పిల్లలకు స్థానికత్వం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్రం, ఏపీ సర్కార్ నిర్ణయంతో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసిన 20వేల మంది విద్యార్థులు నైరాశ్యంలో ఉన్నట్లు– తెలిపారు. దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయని, తెలంగాణలో తొందరగా ఏర్పాటు– చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా శివరామకృష్ణ

● నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హన్మకొండ, మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇంచార్జిగా నియమితులైన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చెవ్వ శివరామకృష్ణ కు మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఇన్చార్జిగా మంచిగా పని చేసి పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వరంగల్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ అశ్విన్ రాథోడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ రఘురాం రెడ్డి కృషితో.. 30ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న

# రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణకు మోక్షం

- మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తో ప్రత్యేక భేటీ
- చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా మరోచోట దుకాణాల ఏర్పాటుకు హామీ
- కృతజ్ఞతలు తెలిపిన దుకాణదారులు





**ఖమ్మం మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఎదుట ఇరుకు రోడ్డు, దాని వెంట దుకాణాలతో రద్దీ ఏర్పడి రైల్వే ప్రయాణికులు, ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్న సమస్యకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో.. పరిష్కారం లభించబోతోంది. ఇటీవల కాలంలో.. రైల్వే స్టేషన్ లో ఎస్కలేటర్, ఇతర అభివృద్ధి పనులను ఎంపీ రఘురాం రెడ్డి రెండుసార్లు పరిశీలించిన సందర్భాల్లో.. రోడ్డు విస్తరణ లేక ఇబ్బంది పడుతున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. ఆ తర్వాత రైల్వే జీఎంను కలిసి ప్రాధాన్యతను వివరించగా.. ఆమోదం లభించింది. ఈ క్రమంలో మంగళవారం పలువురు చిరు వ్యాపారులతో కలిసి..మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ అభిషేక్ అగస్త్యను ఎంపీ కలిశారు. దుకాణాలు నిర్వహించే వారికి.. రోడ్డు విస్తరణ తర్వాత ప్రత్యామ్నాయంగా ఆ ప్రాంతంలో ఏర్పాట్లు చేయాలని సూచించగా.. అందుకు కమిషనర్ అంగీకరించారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. దీంతో.. గత 30 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ ఎదుట రోడ్డు విస్తరణ పనులకు మోక్షం లభించబోతోంది. ఎంపీ రఘురాం రెడ్డి ఎంతో చొరవ చూపి..రోడ్డు విస్తరణ చేపడుతున్నారని, అలాగే.. తమ జీవనోపాధి దెబ్బ తినకుండా.. ప్రత్యామ్నాయం చూపారని పేర్కొంటూ అక్కడి చిరు వ్యాపారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వంతో మాట్లాడి నిదులు మంజూరు చేయిస్తా...

● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**గార్ల, మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం రాంపురం పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో మూడు రోజుల పాకాల యేటి వద్ద నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ రోజు మూడవ రోజు నిరాహార దీక్ష శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి కూనంనేని మాట్లాడుతూ దశాబ్ది కాలంగా అనేక ఉద్యమాలు నిర్విహించారు. మీరు చేస్తున్న పోరాటంలో అర్థం ఉన్నది ఎందుకంటే దశాబ్ది కాలంగా మీరు చేసిన పోరాటాలకు అభినందిస్తున్నాను. గత మూడు రోజులగా నిద్రాహారాలు మానేసి సంఘటితంగా నిరాహార దీక్ష చేసినందుకు మీకు విప్లవ అభినందనలు తెలియజేస్తూ ఈ పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ భారం నాపై వేయండి. రాష్ట్ర ప్రభుత్వం తో కొట్లాడి పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జికి నిదులు మంజూరు చేయించి నిర్మాణం చేపిస్తానని కూనంనేని అన్నారు. ఈ నెల 17 తేదీన జిల్లా, మండల ముఖ్య నాయకత్వంతో ఉపముఖ్యమంత్రి బట్టీ విక్రమార్క తో భేటి అవ్వ నున్నట్లు సిపిఐ జిల్లా కార్య దర్శి బి విజయసారథి తెలియజేశారు. ఈ ప్రాంతంలో పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం సిపిఐ పార్టీ ప్రజల కోసం అనునిత్యం ఉద్యమిస్తుందని ప్రజలకు అండగా ఉంటుందని అన్నా రు. ఈ మూడు రోజుల పాటు దీక్ష లో పాల్గొన్న నాయకత్వం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబో యిన శ్రీనివాస్,రాగం రమేష్,దార్ల నాగేష్,సింగు రమేష్,దూపాటి జనార్ధన్,మాగం లోకేష్,ఇరుగు వెంకటేష్,పొన్నం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారులి ఈ దీక్ష విరమణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి.అజయ్ సారథి,పెరుగు కుమార్,చించకుంట్ల వెంకన్న,సాంబ లక్ష్మి,సారిక శ్రీనివాస్, వెలుగు శ్రావణ్,తండా సందీప్, నాదెండ్ల పద్మ,తండా సతీష్,మైమూద్,వీరవెల్లి రవి,కూరం భాగ్య, ఎర్రోజు పద్మ,ముడుసు రాని,మాలోత్ రవిందర్,గుండా సుధాకర్ రెడ్డి,గుగులోత్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




# సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

● పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్



**పరకాల, మే 13(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నేల 15 నుండి 26 వరకు కాలేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు నడువుతున్నట్టు పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. రోజుకు 10 ప్రత్యేక బస్సులు పరకాల నుండి కాళేశ్వరం కు నడుపుతున్నట్టు తెలిపారు ఈ పుత్యేక బస్సులకు చార్జీలు పరకాల నుండి కాళీశ్వరంకు పెద్దలకు 190/- రూ?లు పిల్లలకు 110/- రూలు గా నిర్ణయించినట్టు తెలిపారు. కావున భక్తులందరు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9705479088, 7382 926774 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# సైనిక పాఠశాల కళాశాల విద్యార్థులు పూర్తి స్థాయి ఉత్తీర్ణత

● విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ సురేందర్







**ఖానాపూరం మే 13, (పీసీడబ్ల్యూ న్యూస్):** అశోక్ నగర్ సైనిక్ స్కూల్ లో సీబీఎస్సీ 12వ మరియు 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తరగతిలో 80 మంది విద్యార్థులకు గాను 80 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని, అదేవిధంగా 10వ తరగతిలో 61 మంది గాను 61 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 12వ తరగతిలో జి గణేష్ 500 మార్కులకు గాను 442 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచాడని, అదేవిధంగా కే గోపాల్ 435 మార్కులు, ఎస్ ముఖేష్ 415 మార్కులు సాధించి రెండవ మరియు మూడవ స్థానాల్లో నిలిచారని తెలిపారు. 10వ తరగతిలో 500 మార్కులకు గాను 456 మార్కులతో ఏ రాజ్ కుమార్ కళాశాల టాపర్గా నిలిచారని, అదేవిధంగా 452 మార్కులతో జీ నవదీప్, 448 మార్కులతో డి గణేష్ ద్వితీయ మరియు తృతీయ స్థానాల్లో నిలిచారని తెలిపారు. అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులను అందు కృషిచేసిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయ తర సిబ్బందిని డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి, ప్రిన్సిపల్ స్కూల్ ఉప్పలయ్య, వైస్ ప్రిన్సిపాల్ సాయిలు అభినందించారు.

# నర్సంపేటలో మెడికల్ కాలేజ్ సందర్శన

- జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్
- వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట, మే 13,(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట మెడికల్ కళాశాలను సందర్శించిన జాతీయ ఎస్ టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ ని శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గం లోని పర్యటనలో భాగంగా జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ నర్సంపేటలోని మెడికల్ కళాశాలను సందర్శించి మెడికల్ కళాశాలలోని మౌలిక సదుపాయాలను కళాశాల యజమాన్యం మరియు విద్యార్థులను అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరడమైనది. అనంతరం మెడికల్ కళాశాల లోని అవుట్సోర్సింగ్ పోస్టుల్లో జరిగినా అవకతవకలను వెంటనే సూపర్డెంట్ ఒక నివేదికను సమర్పి ంచాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలో అశుభ్రతతో నిండి ఉండగా దానిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్టీ కమిషన్ మెంబర్ ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, కంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్( చిన్న ), ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,జిల్లా ఉపాధ్య క్షులు అజ్మీర శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, అన్ని మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు,బిజెపి కార్యకర్తలు, అన్ని మోర్చా అధ్యక్షుడు ఆయన వెంట పాల్గొనడం జరిగింది.

# బస్తీ దవాఖానకు నియమితులైన డాక్టర్లను సన్మానించిన ఎమ్మెల్యే నాగరాజు



**హన్మకొండ, మే 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు నూతనంగా మడికొండ బస్తీ దవాఖాన కు డాక్టర్ల నియమితులైన ఎం.డి ఇర్ఫాన్, సంపత్, ప్రోగ్రామర్, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కి పుష్పగుచ్చం అందజేసి కలవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మడికొండ బస్తీ దవఖానకు నియమితులైన డాక్టర్లను శాలువా లతో సత్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శ



**చిట్యాల, మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాలలోని రామ్ నగర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆరెపల్లి సమ్మయ్య హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు వారి వెంట బి ఆర్ఎస్ పార్టీ చిట్యాల మండల అద్యక్షులు అల్లం రవీందర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు రాజిరెడ్డి మండల నాయకులు పాంద్రాల వీరస్వామి పెరుమాండ్ల రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న ట్యాబ్‌ను బాధితురాలికి అప్పగించిన సుబేదారి పోలీసులు



**హనుమకొండ, మే 13(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ లోని స్నేహ నగర్ కి చెందిన గుగులోతు రిషిక అనే విద్యార్థిని సోమవారం అనగా 12/5/25 రోజున హైదరాబాదులో IP MAT పరీక్ష రాసి మంగళవారం మధ్యాహ్నం హైదరాబాదు నుండి హనుమకొండ వరకు ఆర్టీసీ బస్ లో ప్రయాణం చేసి సుబేదారి బస్టాప్ వద్ద బస్సు దిగి ఇంటికి చేరుకునే లోగా తన వెంట తీసుకువచ్చిన ట్యాబ్ కనిపించలేదు. వెంటనే సుబేదారి పోలీస్ స్టేషన్ కి వెళ్లి సుబేదారి ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డికి దరఖాస్తు చేయగా.., సుబేదారి ఎస్సై రామారావు, కానిస్టేబుల్ లియాఖత్ ఆలీ లు వెంటనే స్పందించి గుగులోతు రిషిక పోగొట్టుకున్న ట్యాబ్ ను త్వరతగతిన ఛేదించి బాధితురాలికి తిరిగి అప్పగించారు. త్వరతగతిన ట్యాబ్ ను తిరిగి విద్యార్థినికి అందించడం పట్ల పలువురు అభినందించారు.

# పోలీస్ నిఘా నీడలో కాకతీయ హరిత హెూటల్

- సుబేదారి సిఐ సత్యనారాయణ రెడ్డి

**హనుమకొండ, మే 13(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలకు సంబంధించి హెరిటేజ్ పర్యటనలో భాగంగా రేపటి ప్రపంచ సుందరి మణుల వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండలోని హరిత హెూటల్లో బస చేయనున్న నేపథ్యంలో హరిత హెూటల్ చుట్టూ 200 మంది భద్రత సిబ్బందితో భారీ భద్రత ఏర్పాటు చేసినట్లు సుబేదారి ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి తెలిపారు.





## సిబిఎస్ఈలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు



**హైదరాబాద్, మే13(పీసీడబ్ల్యూ న్యూస్):** సిబిఎస్ఈ ఫలితాల్లో హిమాయత్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారాని స్కూల్ వైస్ చైర్‌పర్సన్ ప్రార్థన మణికొండ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులలను స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తో కలసి ఆమె అభినందించారు. మంగళవారం విడుదలైన ఫలితల్లో పోలెపెద్ది లాస్య శ్రీకరి(97.17), అర్షీల్ రాహుల్ షా(96.17), బండరు వి.ఎ.అగస్త్య(95.33), శ్రేయాంష్ మెహతా(95.17), జాన్వి భగవాని(94.33), ఆర్కిట్ చవన్(93.33), బౌమిక్ ఎస్వీఎన్ఎల్.నాయుడు(92.00), సంజన చౌహాన్(92.17), కునాల్ సింగ్(92.33), పప్పుల సాయి విదాత్(92.33), నేహాల్ చేతల(92.33), తిమ్మసారథి భువన కుమార్(92.00), పృథ్వీ అగర్వాల్(91.50), పునీత్ శర్మ(90.83) శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు.

## డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారి పర్యవేక్షణ



**కాళేశ్వరం: మే13(పీసీడబ్ల్యూ న్యూస్):** డాక్టర్ రవీంద్ర నాయక్ మంగళవారం నాడు కాళేశ్వరం నందు 15వ తేదీ ప్రారంభం అవుతున్నటువంటి సరస్వతి పుష్కరాలను,సంబంధించినటువంటి వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఆరోగ్య శిబిరాలు ఉద్యోగస్తుల హాజరు, డ్యూటీ రోస్టర్, మందుల ఏర్పాటు మొదల గునవి పరిశీలించారు. అనంతరం ప్రోగ్రాం ఆఫీసర్లు కోర్ కమిటీ మెంబర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పుష్కరాల సమయంలో విధిగా స్టాఫ్ అందరు ప్రజలకు అందుబాటులో ఉండి సరియైన వైద్యం అందించాలని సూచించారు వీరితోపాటు డిఎం హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ పి ఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, సందీప్, ఎం ఓ లు మొదలగు వారు.పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**రాయికల్ మే13(పీసీడబ్ల్యూ న్యూస్):** రాయికల్ మండలంలోని మూటపల్లి గ్రామ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు ఆలయ ఆవరణలో హెూమం పూజా,మహా పూర్ణహుతి,పుష్ప యాగం, కార్యక్రమాలను అర్చకులు పూర్ణ చంద్రచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వామివారి ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహించి స్వామివారికి చక్రస్నానాన్ని జరిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్,రమణ,ఆలయ చైర్మన్ వెంకటేశ్వరరావు,తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, విష్ణు,రమేష్,మధు, శేషు,రాజారెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## కొటపల్లిలో రైతులతో అటవీశాఖ అధికారుల సమావేశం..

**కొటపల్లి మే13(పీసీడబ్ల్యూ న్యూస్):**మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం లోని బొప్పారం, ఎదగట్టా, పారపెల్లి గ్రామాలలోని రైతులకు అటవీ పోడు భూములలో హక్కు పత్రాలు కలిగిన వారు మాత్రమే సాగు చేసుకోవాలని అనర్హులు సాగు చేయకూడదని అటవీ అధికారులు సమావేశం నిర్వహించి న్నారు. చట్టావ్యతిరేక పనులు చేయకూడదని అటవీ వన్య ప్రాణుల గూర్చి అవగాహనా కల్పించారు.ఈ సమావేశంలో అటవీ క్షేత్రధికారి సదానందం కోటపల్లి రేంజి సిబ్బంది పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తరింప చేయాలి

- అయ్యగారిపల్లిలో ఈ నెల 15న జరిగే సిపిఐ కొరవి మండల తొమ్మిదవ మహాసభలను జయప్రదం చేయాలి
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి





**కురవి, మే 13(పిసీడబ్ల్యూ న్యూస్):** క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తరింప చేయడానికి ప్రజలకు అందుబాటులో ఉండి పోరాటాలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ కొరివి గ్రామ శాఖ 9వ మహాసభ పార్టీ కార్యాలయంలో జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో వామపక్ష భావజాలాన్ని తుడిచి పెట్టాలని దుష్ట పన్నాగం మావోయిస్టులపై మిలట్రీ దాడులు చేయడాన్ని వెంటనే ఆపాలని, శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక ఆర్థిక సమస్యగా భావించి చర్చల ద్వారానే మావోయిస్టుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అయ్యగారి పల్లి లో ఈనెల 15 న జరిగే సిపిఐ కొరవి మండల తొమ్మిదవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.కొరవి గ్రామ శాఖ కార్యదర్శిగా తురక రమేష్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికకాగా సహాయ కార్యదర్శిగా కొనతం మహేష్ 9 మంది కమిటీ సభ్యులతో ఎన్నుకున్నారు ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుడమ వెంకన్న ,దూది కట్ల సారయ్య, కొనతం సత్యం, బొల్లం ఉప్పలయ్య ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గానికి మిగిలిన 5,000 దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే రెండవ విడత నిధులు విడుదల చేయండి...

- కరీంనగర్ కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**కరీంనగర్,మే13(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన దళిత బంధు పథకంలో ఇంకా మంజూరు కాకుండా మిగిలిపోయిన సుమారు 5,000 లబ్ధిదారులకు తక్షణమే రెండవ విడత నిధులు విడుదల చేయాలని కోరుతూ, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ని సోమవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ"తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన దళిత బంధు పథకాన్ని ప్రారంభించిన తెలంగాణ తొలి సీఎం శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. హుజురాబాద్ నియోజకవర్గానికి ఈ పథకం కింద 18,000 లబ్ధిదారులకు రూ.10 లక్షల చొప్పున మంజూరు చేసిన నిధులు ఒక దిశగా మార్గదర్శకంగా నిలిచాయి. ఇప్పటివరకు 13,000 మందికి నిధులు విడుదలై, వారు తమ యూనిట్లను విజయవంతంగా అమలు చేసుకున్నారు. అయితే మిగిలిన సుమారు 5,000 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. వారి ఖాతాల్లో పైసలు జమ అయినప్పటికీ వాటిని ఫ్రీజ్ చేసి ఉంచడమే వారి కుటుంబాల ఆర్థిక స్థితిని దెబ్బతీసింది.""ఈ నిధుల విడుదలకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసినా, ఇప్పటికీ ఒక్క లబ్ధిదారుడికీ నిధులు విడుదల కాలేదు. ప్రభుత్వంపై అదనపు భారం లేకుండా ఇప్పటికే జమ అయిన ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను,"అన్నారు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి **ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రధాన డిమాండ్లు:** 1. లబ్ధిదారుల ఖాతాల్లో ఉన్న ఫ్రీజ్‌ను తక్షణమే ఎత్తివేయాలి. 2. మిగిలిన 5,000 లబ్ధిదారులకు రెండవ విడత నిధులు వెంటనే విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఇల్లందకుంట మాజీ ఎంపీపీ పావని వెంకటేశ్, మొలుగు దిలీప్, నాగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల దిష్టిబొమ్మను దగ్ధం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు...



**హుజురాబాద్,మే13(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈరోజు హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ రెడ్డి తెలంగాణ వచ్చిన తొలి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా వారు నిర్వహించిన బాధ్యతల వల్ల నేడు అనుభవిస్తున్న తెలంగాణ ప్రజల గోస వారికే చెందుతుందని వారు కేసీఆర్ పై యుద్ధం చేస్తానని చెప్పి ఆలయ భూములను ఆక్రమించిన కేసులో ఎక్కడ జైల్లోకి వెళ్లాల్సి వస్తుందని భారతీయ జనతా పార్టీ లోకి మారి బాగా మాసిన బురద బట్టలు వాషింగ్ మిషన్ లో వేస్తే ఎలా తెల్లబడతాయో బిజెపి పార్టీలో మారిన తర్వాత నేను అలానే ఉన్నాను అని భ్రమ పడుతున్న. నాపైన ఎటువంటి అవినీతి మరకలేదు అని నేడు రాష్ట్ర అభివృద్ధికి గడిచిన కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో గాడిది గుడ్డు సున్నా ప్రవేశపెడుతోంది తెలంగాణ ప్రజలు గమనిస్తున్న తీరును వారు ఎలా మభ్య పెట్టాలో తెలియక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం మానుకొని తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం ఇవ్వవల సిన నిధులపై గట్టిగా మాట్లాడి దమ్ము ధైర్యం ఉంటే నిధులు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మరొక మారు ముఖ్యమంత్రి గారి పై గాని రాష్ట్ర మంత్రులపై గాని అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే మా యూత్ కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని రోడ్ల మీద తిరగకుండా చేస్తామని హెచ్చరిస్తున్నాం. యూత్ మండల ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లురి విష్ణు వర్ధన్, సంపంగి అరుణ్, ప్రధాన కార్యదర్శి పంజాల రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు గోస్కుల మధుకర్ బన్నీ, సంపత్, ఏనుగుల బన్నీ, కృష్ణంరాజు, సాయి, అజయ్, ప్రదీప్, జాన్సన్, సాయి,హర్ష,శ్రీకాంత్ తదితరులు.

## మే 20 వ తేదిన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...

- సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**రామగుండం,మే13(పీసీడబ్ల్యూ న్యూస్):** తేదీ 13:05:2025 నాడు గోదావరిఖనిలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, సి.పి.ఐ ఎం.ఎల్, మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, టి యు సి ఐ, జిల్లా నాయకులు గూడూరు వైకుంఠం పాల్గొని మాట్లాడుతూ మే 20 వ తేదీన దేశ వ్యాపితంగా సార్వత్రిక సమ్మెను కేంద్ర ప్రభుత్వ విధానాలకు ఒక్క రోజు సమ్మెను ను చేయాలనీ దేశంలోని అన్ని జాతీయ కార్మిక సంఘాలు నిర్ణ ఇంచాయి ఈ సమ్మెకు మద్దతుగా రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సూచించారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కొడ్స్ ను రద్దు చేయాలనీ, కార్మికులందరికి కనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలని, కనీస పెన్షన్ నెలకు 9 వేలు ఇవ్వాలని పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ, లను అమలు చేయాలనీ కార్మికులకు కనీస భద్రత కల్పించాలని ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలని, రైతు చట్టాలను రద్దు చేసి, ఎం.ఎస్.పి, చట్టం అమలు చేయాలనీ తదితర డిమాండ్స్ కోసం జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. కార్మికులు, రైతులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ, ఎన్టిపిసి, బ్రాంచ్ అధ్యక్షులు తుళ్ళ శంకర్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కలవల రాయమల్లు,రాజన్న ధర్మయ్య సురేష్ నాని తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు రాజకీయ శక్తిగా ఎదగాలి

- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య





**గంగాధర, మే 13(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మండలం గంగాధర మండల కేంద్రంలో విలేకరుల సమావేశం. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు రాజకీయాలను శాసించే శక్తిగా ఎదగాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. మంగళవారం గంగాధర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే లో సుమారు 28 లక్షల మున్నూరు కాపులతో 18% తో బీసీల్లో మొదటి స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో 13.5 ఐదు శాతంగా పేర్కొంది. మొదటి స్థానంలో ఉన్న మున్నూరు కాపులను ఐదవ స్థానంలో ఉన్నట్లు చూపించిందన్ని పేర్కొన్నారు. గత కేసిఆర్ ప్రభుత్వం లో అన్ని కుల సంఘాలకు నిధులు కేటాయించిన అప్పటి ప్రభుత్వం మున్నూరు కాపులకు ఒక్క రూపాయి కేటాయించలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొసైటీని మాత్రమే ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ, గ్రామస్థాయి నుండి మున్నూరు కాపు సంఘాలను బలోపేతం చేయడంతో పాటు, గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు పూర్తి చేసి, రాష్ట్ర కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. మున్నూరు కాపుల బలాన్ని చాటడం ద్వారా మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసేలా, కార్పొరేషన్కు ప్రభుత్వాలు నిధులు కేటాయించేలా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ కన్వీనర్ మడ్లపల్లి శ్రీనివాస్, సంఘం రామడుగు మండల అధ్యక్షుడు పూదరి తిరుపతి, టిఎంకే జేయు రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల బుచ్చి రాములు, మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, సంఘం సభ్యులు మడ్లపల్లి గంగాధర్, మాడిశెట్టి జనార్ధన్, అమీరిశెట్టి భూమ్ రెడ్డి, గంట కిషన్, చిందం రమేష్, ఆకుల అంజయ్య, జారతి సత్తయ్య, సామంతుల శ్రీనివాస్, దొడ్ల ఎల్లారెడ్డి, చిరుత శ్రీనివాస్, ఆకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర మండలంలో మహిళా అదృశ్యం



**గంగాధర, మే 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో కనకట్ల శిరీష అనే మహిళ కనిపించకుండా పోయినట్లు శిరీష తండ్రి, పిల్లి. బాబు s/o నర్సయ్య.. ఉప్పరమల్యాల గ్రామం అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఇన్చార్జి ఎస్ఐ స్వాతి తెలిపారు. వివరాలలోకి వెళితే ...10-05-2025 రోజున రాత్రి 7 గంటల సమయాన కనపట్ల శిరీష అల్లుడు మహేష్ డబ్బుల విషయంలో చిన్న గొడవ జరిగిందని, మరుసటి రోజు తేది : 11-05-2025 రోజున ఉదయం 11:00 గంటలకు ఉప్పర మల్యాల బస్టాండులో నిలబడ ఉన్న శిరీష ను తండ్రి బాబు, మరియు భర్త ఆమెను చూసి ఎటు వెళ్తున్నావు అని అడగగా గంగాధర వెళ్ళ సామాను కొనుకొని వస్తానని చెప్పింది. గంగాధర వెళ్లిన శిరీష మళ్ళీ తిరిగి రాలేదు అని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. శిరీష వెట్టేటప్పుడు గోధుమ రంగు టాప్, ఎరుపు రంగు చున్ని, ప్యాంటు ధరించినట్లు తెలిపారు. ఆమె 5 అడుగుల ఎత్తు, చామనచాయ రంగు చర్మం కలిగి ఉంటుంది. తరువాత వెతికి ఆమె సమాచారం కోసం బంధువులందరికీ ఫోన్లు చేసినా ఆచూకీ లభించలేదు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు గంగాధర ఇన్చార్జి ఎస్ఐ స్వాతి తెలిపినారు.

# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**● 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన ● ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణ, ఊర చెరువు చుట్టూ ట్యాంక్ బండ్. ● బయ్యారం పెద్ద చెరువును అన్ని విధాల అభివృద్ధి చేస్తాం. ● ఈ నెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం. ● ఇల్లందు నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం.. ● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.**







**బయ్యారం, మే 13(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండలం లక్ష్మీ నరసింహ పురంలో 33/11 కె. వి విద్యుత్ సబ్ స్టేషన్ కు మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన లక్ష్మి నర్సింహపురం, గంధంపల్లి బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగించారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు.గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు.అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు.గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు.ఈ నెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు.గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు.ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియా గాంధీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. మన రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించ లేకపోయారు,కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం,ఏడాదిన్నర కాలంలో 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం.ఇంకో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగ భాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించింది, పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరఫున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. గంధంపల్లిలోని ఇందిరమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రజలకు అంకితం చేశారు. గంధంపల్లి ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చే అవకాశాలను పరిశీలించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో కానీ మండలంలో కానీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఒక దరఖాస్తు ఇస్తే దాని పరిష్కరించేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, వైరా ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి, సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేష్ ,ఆర్డీవో కృష్ణవేణి,మూల మధూకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్,తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,తమ్మిశెట్టి వెంకటపతి, అన్ని విభాగాల జిల్లా అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# సీతారామ నీళ్ల మళ్లింపుతో ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు తీరని ద్రోహం

**● తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతి పత్రం**

**● గోదావరి జల సాధన సమితి చైర్మన్ విశ్వ**





**బయ్యారం ,మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏజెన్సీ గిరిజన ప్రాంతాల త్రాగు సాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన సీతారామ ప్రాజెక్ట్ కొందరి రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం దారి మళ్ళించడంతో ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు తీరని ద్రోహం జరుగుతుందని గోదావరి జలసాధన సమితి చైర్మన్ విశ్వ జంపాల ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం గంధంపల్లిలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాలైన ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు గోదావరి జలాలను సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా త్రాగు,సాగు నీళ్ళు ఇవ్వాలని,సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రీడిజైన్ లో జరిగిన అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణకు ఆదేశించాలని వినతి పత్రం ద్వారా కోరినట్లు విశ్వ తెలిపారు.ఫిబ్రవరి 16, 2016లో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు టేకులపల్లి మండలం రోళ్ళ పాడు వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ.7,926 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపన చేశారని వారు అన్నారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజక వర్గాలలోని 24 మండలాల ప్రజలకు త్రాగు సాగు నీళ్ళు అందించడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్ధేశ్యం కాగా 2018 సం.లో ఈ ప్రాజెక్ట్ ను రీడిజైన్ చేస్తూ గత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయాన్ని 13,243 కోట్ల రూపాయలకు, ప్రస్తుతం ప్రభుత్వం రూ. 19,800 కోట్ల రూపాయలకు పెంచుతూ నాగార్జున సాగర్ ఆయకట్టుగా వున్న పాలేరు, ఖమ్మం వైరా, వేంసూరు, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు ఈ ప్రాజెక్ట్ నీళ్ళను మళ్లిస్తూ, రోళ్ళ పాడును రద్దు చేసి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు నీళ్ళు రాకుండా కుట్ర చేశారని విశ్వ తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఈ తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నదని ఆయన విమర్శించారు. ఈ నీళ్లలో ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల వాటా ఎంతో తేల్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ 2016 ప్రతిపాదిత నమూనా డి పి ఆర్ ను, 2018 ప్రతిపాదిత నమూనా (డి పి ఆర్)ను ప్రభుత్వం బహిర్గతం చేయాలని, సాగు త్రాగునీరు లేక ఇల్లందు ఏజెన్సీ ప్రాంత ప్రజలు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గం ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని, ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ఇక్కడ కాదని నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలకు నీళ్లను తరలించడం, స్తిరికరించడం, రెండో పంటకు నీళ్లను తరలించుకపోవడం కుట్రపూరిత చర్య ఆయన అన్నారు. 2016లో ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టుకు ఆ తర్వాత నిర్మాణం చేపట్టిన సీతారామ ప్రాజెక్టుకు ఏ మాత్రం పొంతన లేదనీ, రోళ్ళపాడు/సీతారామ ప్రాజెక్టును రద్దుచేసి ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాలకు తీరని అన్యాయం చేశారనీ ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ లో భారీ అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని, మొదట ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత నమూనాకు పూర్తి విరుద్ధంగా రీడిజైన్ చేసి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం అన్యాయమని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మంత్రిగా వుండి ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామా ప్రాజెక్ట్ రీడిజైన్ లో జరిగిన అవినీతి, అక్రమాలకు సంబంధించి పూర్తి బాధ్యత వహించాలి విశ్వ డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి నిజానిజాలు నెగ్గు తేల్చి ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు గోదావరి నీళ్లను సాగు త్రాగు నీరుగా అందించాలని ప్రభుత్వాన్ని విశ్వ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోదావరి జల సాధన సమితి కన్వీనర్ పానుగంటి రాధాకృష్ణ, గోదావరి జల సాధన సమితి నాయకులు మాలోత్ సక్రు, కత్తి సత్యం, గిన్నారపు మురళి తారకరామారావు, కందునూరి ఈశ్వర్ లింగం, ధనియాకుల రామారావు, ఎస్కే యాకూబ్ పాషా, సయ్యద్ షర్ఫుద్దిన్, ఏసుమల్ల రాజశేఖర్, నక్క శివకృష్ణ, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, శంషాద్ బేగం, కొనకంచి రామకృష్ణ, శ్రీను, ఈరియా, వస్య తదితరులు పాల్గొన్నారు.

---

# గౌతముడు ప్రపంచానికి జ్ఞానాన్ని పంచారు

**.బుద్ధుని జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ.మాదిగ లాయర్స్ ఫెడరేషన్,అధ్యక్షులు జూపాక వెంకట్**

**గోదావరిఖని:మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**గౌతమ బుద్ధుడు ప్రపంచానికి జ్ఞానాన్ని అందించాడని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు జూపాక వెంకట్ అన్నారు. మంగళవారం గోదావరిఖని మానసిక వికలాంగులకు గౌతమ బుద్ధుడు జయంతి సందర్భంగా పండ్లు పంపించేసి ఆయన మాట్లాడారు. రాజవంశంలో పుట్టినప్పటికీ రాజ్యాన్ని వదిలి సర్వము త్యాగం చేశారని కొనియాడారు. దుఃఖంతో కూడిన చావు పుట్టుకల మర్మం ఏంటో తెలుసుకోవాలని అతి చిన్న వయసులోనే జ్ఞాన సముపార్జనకి బోధి చెట్టు కింద ఎంతో కాలం తపస్సు చేసి జ్ఞానోదయం పొందారన్నారు. గౌతమ బుద్ధుని బోధనల గురించి వారి పుట్టుక ప్రత్యేకతను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ లాయర్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పెరిక మనోహర్, కోశాధికారి పులిపాక ప్రవీణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆసంపల్లి రవి, జాయింట్ సెక్రెటరీ ఇరుగురాల సంతోష్, కాదాశి శేఖర్, సభ్యులు గొర్రె రమేష్, విద్యార్థులు, ఆధ్యాపకులు, సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



---

# పోలీసుల నిఘా నీడలో ప్రపంచ సుందరీమణుల పర్యటన

**● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**




**హనుమకొండ, మే 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీమణుల రేపటి పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హిరిటేజ్ పర్యటనలో భాగంగా రేపు హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం వున్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిష నర్ అధికారులను అదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగు తోందని.ఇందులో ముగ్గరు డిసిపిలు, ఒక అదనపు డిసిపిలు, 11ఏసిపిలు, 32మంది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు 81ఏఎస్ఐ/ హెడ్‌కానిస్టేబుళ్ళు 155 కానిస్టేబుళ్ళు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హెూంగార్డ్స్ 210తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని. పోలీస్ కమిష నర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహి స్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహిం చాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం...



**అవుకు 13(పిసిడబ్ల్యూ న్యూస్):** అవుకు మెట్టుపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో అవుకు పట్టణానికి చెందిన ముడావత్ రసూల్ నాయక్(61) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు అవుకు పట్టణానికి చెందిన ముడావత్ రసూల్ నాయక్ మెట్టుపల్లి టన్నెల్ నిర్మాణ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మంగళవారం ఉదయం ద్విచక్ర వాహనంపై పనికి బయలుదేరగా రామవరం నుండి మొక్కజొన్న లోడుతో వస్తున్న లారీ మెట్టుపల్లి అవుకు గ్రామాల మధ్య మోరీ వద్దకు రాగానే ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ముడావత్తు రసూల్ నాయక్ అక్కడికక్కడే మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తము మృతదేహాన్ని అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య లక్ష్మీదేవి బాయ్, ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# రైతులు భూసార పరీక్షలు చేయించుకోండి

**- అగ్రికల్చర్ అసిస్టెంట్ భారతి**



**బేతంచెర్ల మే 13(పిసిడబ్ల్యూ న్యూస్):** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామం లోని రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ భారతి అన్నారు. మండలం లోని కొమ్మూరు కొట్టాల గ్రామం లోని రైతు నారాయణ పొలం లో వి ఏ ఏ భారతి భూసార పరీక్షలు మంగళవారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... రైతులు భూసార పరీక్ష చేపించుకుంటేనేల సారాన్ని తెలుసుకోవడం,ఎరువుల వినియోగాన్ని మెరుగుపరచడం,పంట ఎంపికలో సహాయం, నేల సంరక్షణ,పంట దిగుబడి పెరుగుదల,ఖర్చు తగ్గింపు,పర్యావరణ పరిరక్షణ,స్థిరమైన వ్యవసాయం, మొదలగు ఉపయోగాలు కలుగుతాయియని ఆమె అన్నారు.ఈ పరీక్షలు రైతులకు వారి నేలల గురించి అవగాహన కల్పించడంలో మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో సహాయపడతాయని ఆమె అన్నారు .

# ఆలమూరు ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ నియామకం



**రుద్రవరం,13(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ నియామకం చేపట్టారు. గత రెండు నెలల క్రితం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గాయత్రి ఉన్నత చదువుల నిమిత్తం వెళ్లారు. దీంతో మరో డాక్టర్ అమర్నాథ్ రెడ్డి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇటీవల అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి ఆరోగ్య కేంద్రాలకు కొత్త డాక్టర్ల నియామకం చేపట్టారు. ఇందులో భాగంగా డాక్టర్ శ్రీజా రెడ్డిని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె బాధ్యతలు చేపట్టారు.

# రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్‌ను కలిసిన ఆళ్లగడ్డ జనసైనికులు

**ఆళ్లగడ్డ మే 13(పిసిడబ్ల్యూ న్యూస్):**జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ అబిద్ మీర్జా ను ఆళ్లగడ్డ జనసైనికులు కలిశారు. మంగళగిరిలోని జనసేన రాష్ట్రస్థాయి మైనార్టీ నాయకుల సమావేశంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనను రాయలసీమ జోనల్ కమిటీ మెంబర్ మాబు హుస్సేన్, ఆళ్లగడ్డ జనసేన పార్టీ మైనార్టీ నాయకులు దస్తగిరి, ఉయ్యాలవాడ మండల నాయకులు దూదేకుల కొట్లో బాబు, అబ్దుల్లా, చాగలమర్రి సిరివెళ్ల మండల నాయకులు రఫీ, జమాల్ లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జనసేన పార్టీ ఒంగోలు జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్ ను కూడా మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.



# సిబిఎస్ఈలో 'మెరిసిన" శ్రీ రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు

● సిబిఎస్ఈలో నూటికి నూరు శాతం విజయం సాధించిన శ్రీ రామానుజన్ సిబిఎస్ఈ స్కూల్

● ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన పాఠశాల డైరెక్టర్, కరెస్పాండెంట్ ముచ్చ అరుణ-రాజిరెడ్డి, ఏఐసీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి















**హనుమకొండ, మే 13(పిసిడబ్ల్యూ న్యూస్):** సిబిఎస్ఈ ఫలితాల్లో శ్రీ రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి నూటికి నూరు శాతం విజయం సాధించి ప్రభంజనం సృష్టించారు. మంగళవారం సిబిఎస్ఈ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో శ్రీ రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులంతా విజయకేతనం ఎగరవేయడం పట్ల పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి మేనేజ్మెంట్ టీంను, ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులను అభినందించారు. ఇందులో శ్రీ లక్ష్మీ ప్రియ కు 500 మార్కులకు గాను 389 మార్కులు, ఆర్యన్ కు 380 మార్కులు, బిట్టు నాయక్ కు 375 మార్కులు, వర్షినికి 369 మార్కుల తో అత్యున్నత ప్రతిభ కనబరిచి జిల్లా టాపర్ గా నిలిచారు. పాఠశాల మిగతా విద్యార్థులు 300కు పైగా మార్కులు సాధించారు. సబ్జెక్టు వైజ్ గా తెలుగులో 90, ఇంగ్లీషులో 86, మ్యాస్ లో 80, సైన్స్ మరియు సోషల్ లో 81 మార్కులు సాధించి రామానుజన్ సిబిఎస్ఈ స్కూల్‌కి పేరు, ప్రఖ్యాతలు తీసుకువచ్చారు. సిబిఎస్ఈలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి, కరస్పాండెంట్ ముచ్చ అరుణ-రాజిరెడ్డి, ఏఐసీసీ సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సన్మానించి అభినందించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ.. మా రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు సి బి ఎస్ ఈ లో నూటికి నూరు శాతం విజయం సాధించడం ఎంతో అభినందనీయమని, వారికి ఎల్లప్పుడూ నా ఆశీస్సులు ఉంటాయని, రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయిలో రాణించి, అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఏఐసీసీ సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో శ్రీ రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు సిబిఎస్ఈలో జిల్లా టాపర్ గా విజయం గొప్ప విషయం అన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కు, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు నా అభినందనలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు







**హనుమకొండ, మే 13(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. బోనాల పండుగ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు ని గౌడ సంఘం నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ సిరంగీ సునిల్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, గోపాలపురం గౌడ సంఘం అధ్యక్షులు చింత రమేష్ గౌడ్, గోపాల్ పూర్ మాజీ సర్పంచ్ దూలం సదానందం గౌడ్, కాశగోని జనార్దన్ గౌడ్, దూలం శ్రీనివాస్ గౌడ్, వల్లాల రాజ్ కుమార్ గౌడ్, దూలం అనిల్, పెరుమాండ్ల అరుణ్, జక్కు శ్రీను గౌడ్, గోడిశాల సంధ్య - అర్జున్ గౌడ్, ఎల్ఐసి ప్రభాకర్, తో పాటు డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.ం

# సరస్వతి పుష్కరాల్లో ఎస్‌డిఆర్ఎఫ్ సేవలు

**కాళేశ్వరం : మే 13(పిసిడబ్ల్యూ న్యూస్):** సరస్వతి పుష్కరాల్లో ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ సేవలు వినియోగించనున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్ తెలిపారు.మంగళవారం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేయు నది త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం, బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసరస్వతి నదీ పుష్కర మహోత్సవాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమమైన భద్రత మరియు అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు కాళేశ్వరంలో జాతీయ, రాష్ట్ర విపత్తులు దళ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్ డి ఆర్ ఎఫ్ ఒక టీము 34 మంది, ఎస్ డి ఆర్ ఎఫ్ రెండు టీములు 66 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24/7 విధులు నిర్వహిస్తారని తెలిపారు. సరస్వతి పుష్కరాల సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి తక్షణమే సేవలు అందించేందుకు జాతీయ విపత్తుల స్పందనా దళం (ఎన్ డి ఆర్ ఎఫ్ ) మరియు రాష్ట్ర విపత్తుల స్పందనా దళం (ఎస్ డి ఆర్ ఎఫ్ ) బలగాలను వివిధ ఘాట్ల వద్ద సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. రెండు టీములు ఘాట్స్ వద్ద ఒక టీము దేవాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు భద్రతా నిబంధనలను పాటిస్తూ, అధికారుల సూచనల ప్రకారం పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు. భక్తులు ప్రమాద హెచ్చరికల సూచికలు దాటి నదిలోకి వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# ఇసుక టాక్స్ పాలసీ తీసుకురావాలి: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ

**తంగళ్ళపల్లి:మే 13(పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో అమలవుతున్న ఇసుక టాక్స్ పాలసీని సిరిసిల్లలో కూడా అమలు చేయాలని కోరిన టోనీ.మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన నాయకులు. సామాన్యులకు అందుబాటులో ఉండే విదంగా ఇసుక పాలసీని తీసుకురావాలని మాట్లాడినా మండల అధ్యక్షుడు.జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లు ఈ విషయంలో చోరవచూపాలని వేడుకోలు.గత ప్రభుత్వ హయంలో జరిగిన అవకతవలతోనే ఇసుక రవాణా విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు పేర్కొన్న టోనీ.ప్రజా ప్రభుత్వంలో సామాన్యులకు సైతం ఇసుక అందుబాటులో ఉండేటట్లు నిర్ణయం తీసుకోవాలని కోరిన నేతలు .దూరాన్ని బట్టి ఇసుక రవాణాకు చాలన్ కట్టే విదంగా ఇసుక పాలసీని అమలు చేయాలని మాట్లాడిన టోనీ.అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటునే..సామాన్యులకు ఇసుక సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరడం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ తో పాటు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్

**జోగులాంబ మే 13(పిసిడబ్ల్యూ న్యూస్):** రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకోవడంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. గద్వాల మండలం కొత్తపల్లి, రేకులపల్లి గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత మిల్లులకు తరలించడంతో పాటు తక్షణమే మిల్లుల వద్ద అన్ లోడింగ్ జరిగేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగాకొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతులను పలుకరించి, ధాన్యం అమ్మకం విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సహకరిస్తున్నారా, సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలతో కూడిన వాహనాలు ఎక్కువ సమయం పాటు నిలిచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుని నిలువ చేసుకునేందుకు వీలుగా అందుబాటులో ఉన్న గోడౌన్లను గుర్తించాలని, హమాలీలు, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా జాప్యం జరుగకుండా చూడాలన్నారు. రైతులు ఇబ్బందులకు గురికాకూడదని, నిర్ణీత గడువు లోపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. సేకరించిన ధాన్యంను మిల్లుల వద్ద అన్ లోడింగ్ లో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, డిప్యూటీ తహశీల్దార్ అజిత్ కుమార్, ఆర్ ఐ రామకృష్ణ, ఏ ఈ ఓ హరీష్ డిపిఎం రామ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# కాల్పుల విరమణపై విమర్శలు తగవు !

యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపారు. అమెరికా పెత్తనమేంటి..? ఎవరిని అడిగి కాల్పులు ఆపారు.. ఎందుకు పాక్‌పై పూర్తిస్థాయి దాడికి పూనుకోలేదు. పాక్ జుట్టు చేతికి అందే సమయంలో మోడీ లొంగిపోయారు. ఇలా రకరకాల ప్రశ్నలు ఇప్పుడు మోడీ లక్ష్యంగా సంధిస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ వారు ఓ అడుగు ముందుకు వేసి ఆనాడు ఇందిరా గాంధీ ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గలేదని, నాటి ఆమె ప్రసంగాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. నిజానికి మోడీ అమెరికా లేదా,పాక్‌కు తలొగ్గారని ఎవరైనా అనుకుంటే భ్రమే అవుతుంది. ఎందుకంటే ఆయన ప్రసంగం విన్నవారు ఈ భ్రమల నుంచి బయటపడాలి. మోడీ ఎక్కడా రాజీపడలేదు. అలాగే పాకిస్థాన్‌కు గతంలో కన్నా గట్టి దెబ్బ కొట్టారు. అంతే కాకుండా కాచుకో అని హెచ్చరించారు. తోక ఝాడిస్తే పాక్ మసవుతుందని నిరూపించారు. ఉగ్రవాదులను ఉసిగొల్పితే నేరుగా పాక్‌పై దాడి చేస్తామని హెచ్చరించారు. ఇక ఇందిర విషయానికి వస్తే..1971లో బంగ్లాదేశ్ విముక్తితో బాగుపడ్డది బంగ్లా తప్ప భారత్ కాదు. కొత్తగా దేశం అవతరించింది. అదికూడా మనకు పక్కలో బల్లెంలా తయారయ్యిందని ఇటీవలి ఘటనలు రుజువు చేస్తున్నాయి. అక్కడా హిందువులను ఊచకోత కోశారు. కనీస కృతజ్ఞత లేకుండా బంగ్లాదేశం నేతలు వ్యవహరిస్తున్నారు. ఇకపోతే ఆనాటి యుద్ధం లో 93వేల మంది పాక్ సైనికులు పట్టుబడితే ఉదారంగా వదిలేశారు. ఆనాడే పట్టుబట్టి పివోకెను స్వాధీన పరచుకునే అవకాశం ఉన్నా వదిలిపెట్టారు. ఇదీ ఇందిరాగాంధీ నిర్వాకం. ఆనాడు గట్టిగా బుద్ధి చెబితే ఇప్పుడు భారత్‌కు ఉగ్రవాదుల సమస్యలు వచ్చేవి కావు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకుంటే మంచిది. అన్నింటికన్నా ముఖ్య విషయమేంటంటే ఆపరేషన్ సింధూర్ కేవలం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు మాత్రమే ఉద్దేశించినది. ఈ క్రమంలో పాక్ కాల్పులకు తెగబడగా మన సైనిక దళాలు మరో అడుగు ముందుకు వేసి పాక్‌ను చావుదెబ్బ కొట్టాయి. మరో వందేళ్లయినా కోలకుకోకుండా సర్వనాశనం చేశాయి. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత రగిలిపోయిన ప్రధాని పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధంచేసి ప్రతిదాడులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి మోడీ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచంతో పాటు దేశం కూడా శ్లాఘిస్తోంది. ఇంటా బయటా ఆయన ప్రతిష్ఠ అమాంతంగా పెరిగింది. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరిలోనూ ప్రతీకారేచ్ఛ రగిలిపోయింది. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని దేశ ప్రజలంతా నినదించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ప్రధానమంత్రి... పాక్‌పై ప్రారంభించిన ప్రతిదాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు. ప్రధాని మోదీ చతురతకు ఇది నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో లక్ష్యం నెరవేరింది. పాక్ గడ్డపై 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. తరవాత పాక్ దీనికి కట్టుబడి అభినందించకుండా ఉగ్రవాదులకు అండగా నిలిచింది. అకారణంగా భారత్‌పై కాల్పులకు తెగబడింది. దీంతో భారత్ ధీటుగా సమాధానం ఇవ్వండంతో చివరకు దానికి చావుదెబ్బ తప్పలేదు. ఎయిర్‌బేస్‌లు దెబ్బతిన్నాయి. అణుస్థావరంపై దాడి జరిగింది. చివరకు కోలుకోలేని స్థితిలో కాళ్లబేరానికి వచ్చింది. మనం నేరుగా చెబితే ఒప్పుకోమన్న భయంతో అమెరికాను వేడుకుంది. అమెరికా ద్వారా పాకిస్థాన్ రాయబారాలు నడిపి కాల్పుల విరమణకు ఒప్పించింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అనూహ్య రీతిలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇది ఒకరకంగా శుభ పరిణామంగా చూడాలి. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ ముగియలేదని మోడీ తేల్చారు. సైన్యం కూడా తేల్చింది. ఏమాత్రం అల్లరి జరిగినా ఈసారి దాడికి రెడీగా ఉంటామని, సింధూర్ ముగియలేదని తేల్చి చెప్పాం. ఉగ్రవాదాన్ని, చర్చలను ఒకేగాటిన కట్టలేమని చెప్పారు. నీళ్లను రక్తాన్ని కలిపి



పారించలేమన్నారు. పివోకె, ఉగ్రవాదంపైనే తదుపరి చర్చలని కూడా మోడీ తేల్చారు. ఇవి గ్రహించకుండా పాక్తో కాల్పుల విరమణ గురించి విమర్శలు చేసేవారు గతాన్ని, ప్రస్తుతాన్ని గమనించి మాట్లాడితే మంచిది. ఇకపోతే పాక్ ఉగ్రవాదులు మత ప్రాతిపదికన మారణహోమం సృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులను సంఘటితం చేశారు. ఫలితంగా ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతమైన నేతగా అవతరించారు. మాకు మోదీ ఉన్నారన్న ధీమాలో ఇప్పుడు దేశ ప్రజలు ఉన్నారు. పాకిస్థాన్ గడ్డపై తిష్ఠవేసిన దాదాపు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగలగడం మన దేశం సాధించిన విజయం. గతంలో పాకిస్థాన్‌పై మన దేశం రెండు పర్యాయాలు యుద్ధం చేయవలసి వచ్చింది. ఈ రెండు సందర్భాలలోనూ భారత దేశానిదే పైచేయి అయింది. కానీ ఇప్పుడు ఉన్నంతగా ఆనాడు పరిస్థితులు అనుకూలించలేదు. ఆనాడే పివోకేను ఇస్తేనే సైనికులను వదులుతామని ఇందిర చెప్పి వుంటే సమస్య ఇంతదాకా వచ్చేది కాదు. భారత్‌తో నేరుగా తలపడి నెగ్గే పరిస్థితి లేనందున ఉగ్ర మూకల ద్వారా మన దేశంలో అలజడులు సృష్టించే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోంది. ఈ క్రమంలో పాక్‌లో తిష్ఠ వేసిన ఉగ్రవాదులు మరింత శక్తిమంతులుగా మారారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ ద్వారా ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా పాక్ మిలటరీకి, ఉగ్రవాద సంస్థలకు మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. తాము శత్రు దేశంగా పరిగణించే భారత్‌ను ఏదో చేయాలన్న దుగ్ధతో పాకిస్థాన్ తన తల కొరివిని తానే పెట్టుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పుడు పహల్గామ్ దాడి తరవాత ఇక పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి దూకుడుగా భారత్‌పై దాడికి దిగే ఛాన్స్ తక్కువ. భారత్ అమ్ముల పొది ఏమిటో పాక్‌కు తెలిసి వచ్చింది. మళ్లీ ఇలాంటి ప్రయత్నం చేస్తే పాక్ ముక్కచెక్కలు కాక తప్పదు. అందుకు మోడీ వ్యూహంతోనే ఉంటారు. భారత రక్షణ దళాలు కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సిద్దంగా ఉన్నాయి. ఇక్కడ అమెరికాకు తలొగ్గి సిందూర్‌ను నిలిపివేశారన్న విమర్శల నుంచి బయపటడి దేశం మొత్తంగా ఒక్కటే అన్న నినాదంతో ముందుకు సాగాల్సి ఉంది.

---

# ముక్తిమార్గం ..చార్‌ధామ్ యాత్ర (ఆధ్యాత్మికం )



**నైనిటాల్,మే13:** మనదేశంలోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గల గంగోత్రి, యమునోత్రి, కేదారనాథ్, బద్రీనాథ్‌లను కలిపి చార్ ధామ్ అని పిలుస్తారు. ఈ ఏడాది అక్షయ తృతీయ రోజున చార్‌ధామ్ యాత్ర మొదలైంది. లక్షలాదిమంది హిందువులు ఈ యాత్రలో పాల్గొందామనుకునే సమయంలో పహల్గామ్ దాడి జరిగింది. అయితే కాల్పుల విరమణ జరగడంతో ఇప్పుడు చార్‌ధామ్ యాత్రకు నమ్మకం ఏర్పాడింది. ప్రభుత్వం కూడా గతం కన్నా మిన్నగా భద్రతా ఏర్పాట్లను చేసింది. చార్‌ధామ్ యాత్ర చేసిన వారికి జననమరణ చక్రభ్రమణం నుంచి విముక్తి దొరకుతుందని నమ్మకం. కేదార్ నాథ్ జ్యోతిర్లింగ దర్శనం తర్వాత స్వామివారి అభిషేక జలం స్వీకరించిన భక్తులకు తప్పక మోక్షం సంప్రాప్తిస్తుందని చెప్తారు. బద్రీనాథ్ దామ్ సందర్శన చేసిన వారు తిరిగి గర్భప్రవేశం చెయ్యదని, ముక్తిని పొందుతాడని శాస్త్రం చెబుతోంది. చార్‌ధామ్ ప్రయాణం వెనుకున్న కారణాలు, ఈ యాత్ర ప్రాశస్త్యం కారణంగా ప్రజలు చార్‌ధామ్ యాత్రకు ఆసక్తి చూపుతారు. ఈ యాత్ర చేయడం వల్ల జీవితానికి ఎన్నో ఆధ్యాత్మిక ప్రయోజనాలు లభిస్తాయని ప్రశస్తి. పరమాత్ముడితో అనుసంధానం చేసే యాత్రే చార్‌ధామ్ యాత్ర. తీర్థయాత్ర చేసే సంకల్పం చేశారంటేనే ఎక్కడో సాత్వికత ఉందని అర్థం. చార్ ధామ్ ఒక సుదీర్ఘ తీర్థయాత్ర. ఈ యాత్ర ఆసాంతం మనసు ఒక పవిత్ర భావనతో ఉంటుంది. ఫలితంగా సానుకూల శక్తులను ఆకర్షించగలుగుతారు. ఈ యాత్ర జీవిత లక్ష్యాలను అర్థం చేసుకోవడంలో మీకు ఎంతో తొడ్పడుతుంది. నిజానికి ఈ యాత్ర జీవన యానానికి ఒక మార్గదర్శనం వంటిది. చార్‌ధామ్ యాత్ర చేసిన వారికి జన్మజన్మలుగా వెంటాడుతున్న పాపాలు ప్రక్షాళన అవుతాయని విశ్వాసం. తెలిసీ తెలియక చేసిన అన్ని తప్పులకు ఈ యాత్ర ద్వారా మన్నింపు దొరుకుతుందని నమ్మకం. చార్ ధామ్ యాత్ర చేసి వచ్చిన వారు మరింత జాగరూకతతో ఇక జీవితంలో పాపాలు చెయ్యకుండా జీవించాల్సి ఉంటుందని నమ్ముతారు. చార్‌ధామ్ లో కేవలం దైవదర్శనం మాత్రమే కాదు, ప్రకృతిలో లీనమైన భగవద్దర్శనం జరుగుతుంది. గంగోత్రి, యమునోత్రి, కేదార్ నాథ్, బద్రీనాథ్ లలోని ప్రకృతి అందాలు ఒక అద్భుతమైన అనుభూతి ఇస్తుంది. చార్‌ధామ్ యాత్ర శరీరానికి అరోగ్యాన్ని ప్రసాధిస్తుంది. ఆయుశ్శును పెంచుతుంది. చార్‌ధామ్ యాత్ర చాలా కష్టాలకోర్చి చెయ్యవలసిన యాత్ర. ఇక్కడి వాతావరణం చాలా స్వచ్ఛంగా ఉంటుంది. పర్యావరణం కాలుష్యరహితంగా ఉంటుంది. భక్తి మనసును శుద్ధి చేస్తే అక్కడి పర్యావరణం నీళ్లు శరీరాన్ని శుద్ధి చేస్తుంది.హిందూ సంస్కృతిపై అవగాహన కోసం చాలా మంది విదేశీయులు ఈ యాత్ర కోసం మనదేశానికి వస్తుంటారు. అక్కడి ప్రజల జీవన విధానం, వారు ధరించే దుస్తులు, ఇతర నమ్మకాల గురించి తెలుసుకుంటారు. అక్కడి సమాజానికి దగ్గరగా మసలడం ద్వారా, సంస్కృతిని ఆకళింపు చేసుకోవడం ద్వారా సహజంగానే ప్రవర్తనలో పరివర్తనను స్వయంగా గుర్తించవచ్చు. ఈ పరివర్తన మన జీవితంలో గొప్ప మార్పుకు కారణం అవుతుంది.

---

## కుడితిలో పడ్డ ఎలుకలా
# పాక్ పరిస్థితి

- సైన్యానికి, ఉగ్రవాదులకు తలొగ్గే దుస్థితి
- బలూచీ ఉద్యమం మరింత ఉధృతంతో భయం

**న్యూఢిల్లీ,మే13:** పాక్ పరిస్థితి ఇప్పుడు కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది. భారత్ ప్రతిదాడితో ఇక ముమ్ముందు సాహసం చేసే పరిస్థితి లేకుండా చేసుకుంది. ఉగ్రవాదులకు తర్ఫీదు ఇవ్వడం, ఉసిగొల్పడం ద్వారా భారీ మూల్యం చెల్లించుకుంది. ఇకపోతే పాకిస్థాన్‌లో ప్రజా ప్రభుత్వం కంటే మిలటరీనే శక్తిమంతమైనది. సైన్యాన్ని ధిక్కరించి పాక్ ప్రధానమంత్రులు పదవిలో కొనసాగలేరని గతంలో అనేకమార్లు రుజువయ్యింది. గతంలో ఎంతో మంది సైన్యాధ్యక్షులు ప్రధానమంత్రులను తొలగించి పాలనా పగ్గాలు చేపట్టారు. అదే సమయంలో ఉగ్రవాద సంస్థలను కాదని స్వతంత్రంగా వ్యవహరించే పరిస్థితి సైన్యానికి కూడా లేదు. సైన్యాన్ని ఉగ్రవాదులు తమ అదుపులో పెట్టుకోగా, ప్రభుత్వాలను సైన్యం తన అదుపులో పెట్టుకుంటోంది. భారత్ ఉగ్రవాదులను మట్టుపెడితే వారికి పాక్ సైన్యం నివాళి అర్పించిందంటేనే ఎంతగా వారు దుస్థితిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఉగ్రవాదులను కట్టడి చేయాలనుకునే ప్రభుత్వాలకు మనుగడ ఉండదు. కొన్ని దశాబ్దాలుగా పాకిస్థాన్‌లో ఇదే పరిస్థితి ఉంది. ఫలితంగా పాకిస్థాన్ అన్ని విధాలుగా నష్టపోతోంది. ఆ దేశం ఆర్థికంగా దివాలా అంచున ఉంది. బయటి నుంచి ఆర్థిక సాయం అందని పక్షంలో పాక్ కుప్పకూలిపోతుంది. ఆర్థిక సంక్షోభం ఒకవైపు - అంతర్గత పోరు మరోవైపు ఆ దేశాన్ని కుంగదీస్తున్నప్పటికీ ఉగ్రవాదులు మతపరమైన ఉన్మాదంతో ఊగిపోతున్నారు. మరోవైపు పాకిస్థాన్‌లో దాదాపు 40 శాతం భూ భాగమైన బలూచిస్థాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడాలని కోరుకుంటోంది. ఇందుకోసం బలూచీలు సుదీర్ఘ పోరాటం చేస్తున్నారు. ఈ తరుణంలో భారత్‌తో సయోధ్యకుమించిన మార్గం లేదు. అందుకే కాల్పుల విరమణకు పాక్ ముందుకు వచ్చింది. ఇందులో పాక్ రాయబేరమే ఎక్కువ. దానికి అంతర్జాతీయ మద్దతు కావాలి. రుణం కావాలి. అందుకే ట్రంప్ కాళ్లావేళ్లా పడి రుణం కోసం కాల్పుల విరమణకు సిద్దపడింది. అయితే ఇది అక్కడి ఉగ్రవాదులకు, సైన్యానికి రుచించకున్నా తప్పని పరిస్థితి. మన దేశం 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం చేసింది. అప్పుడే పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయి స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. మనకు 1947లో స్వాతంత్ర్యం÷-ర వచ్చిన తర్వాత రెండుసార్లు పాకిస్థాన్‌తో, ఒకసారి చైనాతో యుద్ధం చేయాల్సి వచ్చింది. 1971 తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు ఏర్పడటం, స్వల్ప స్థాయిలో దాడులు చేసుకోవడం మినహా పూర్తి యుద్ధం జరగలేదు. 1971లో జరిగిన యుద్ధం గురించి ఇప్పుడు అరవై ఏళ్ల వయసు ఉన్న వారికి కూడా పూర్తిగా తెలియదు. అయితే ఆనాడు బంగ్లాను కోల్పోయిన పాక్ ఇప్‌ఉడు మొండగా ముందకు వెళితే బలూచీని కూడా కోల్పోవడం ఖాయం. అందుకే బలూచీని కాపాడుకునే క్రమంలో కాల్పులకు దూరంగా ఉండడానికి కూడా ఓ కారణంగా చూడాలి.



# బిస్లరీ వాటర్‌తో స్నానం చేసిన నటి శ్రీవిద్య



ఎవరి సమయంలో వారు బెట్టుగా ఉంటారు. నిర్మాతలను ఓ ఆటాడుకుంటారు. అలాంటి ఘటనే శ్రీవిద్య విషయంలోనూ జరిగిందట.కొంత మంది హీరోయిన్‌లు చాలా డిమాండింగ్‌గా ఉంటారు. నిర్మాతలను నానా రకాలుగా ఇబ్బంది పెడుతూ ఉంటారు. ఇందులో భాగంగా తాజాగా ఓ హీరోయిన్ సంబంధించిన వార్త ఒకటి వైరల్ అవుతుంది. ఆమె స్నానానికి కూడా బిస్లరీ వాటర్ కావాలని డిమాండ్ చేసిందట. నటి శ్రీవిద్య.. ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన ఆమె తన యాక్టింగ్ తో సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 800కి పైగా సినిమాల్లో నటించిన ఆమె, నటనతో పాటు- పాటలు పాడడంలోనూ, డబ్బింగ్‌లోనూ తన ప్రతిభను చాటారు. చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోయిన్‌గా.. అటు-పై సపోర్టింగ్ రోల్స్ చేస్తూ అమ్మ, అక్క, చెల్లి, అత్త వంటి క్యారెక్టర్లతో అలరించారు. ఆమె పండించే భావోద్వేగాలకు ప్రేక్షకులు ఫిదా అయిపోయేవారు. అయితే ఓ తెలుగు సినిమా షూటింగ్ సమయంలో రాజమహేంద్రవరం వద్ద గోదావరి నీటితో స్నానం చేయాలంటే గ్లామర్ దెబ్బతింటు-ందని, తనకు కచ్చితంగా బిస్లరీ నీరు తెప్పించాలని పంతం పట్టిందట. అప్పట్లో లీటర్ బాటిల్ రూ.6. దీంతో తప్పేది లేక రెండు బకెట్ల బిస్లరీ నీటిని తెప్పిస్తే అప్పుడు ఆమె స్నానం చేశారట.

# నన్ను భరిస్తున్నందుకు థ్యాంక్స్

**● భార్యకు వెరైటీగా బ్రహ్మాజీ వెడ్డింగ్ యానివర్సరీ విషెస్**



నటుడు బ్రహ్మాజీ టైమింగ్ సెన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఆన్‌స్క్రీన్‌లోనే కాదు ఆఫ్‌స్క్రీన్‌లోను తెగ నవ్విస్తుంటాడు. ఈ మధ్య సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుతున్నాడు. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌కి సంబంధించిన ఇంట్రెస్టింగ్ విషయాలు కూడా షేర్ చేస్తున్నాడు. అయితే బ్రహ్మాజీ సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా తన ఫ్యామిలీకి తప్పక కొంత సమయం కేటాయిస్తుంటాడు. తన భార్యతో ప్రపంచ దేశాలు తిరగడం తనకు ఇష్టమని బ్రహ్మాజీ చెబుతుంటాడు. తాను సంపాదించిన డబ్బు అంతా కూడబెట్టడం గానీ, ఇన్వెస్ట్ చేయడం వంటిది చేయను. వాటితో ప్రపంచదేశాలు చుట్టి వస్తానని ఓ ఇంటర్వ్యూలో అన్నాడు. బ్రహ్మాజీది ప్రేమ పెళ్లి. వారిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఆ ప్రేమ కథ గురించి కూడా బ్రహ్మాజీ ఇది వరకు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. అయితే తన భార్యతో కలిసి అన్ని దేశాలు తిరిగి రావడమే తనకు ఇష్టమని బ్రహ్మాజీ అంటుంటాడు. బ్రహ్మాజీ వెడ్డింగ్ డే కావడంతో తన భార్యకు వెడ్డింగ్ యానివర్సరీ అంటూ స్పెషల్‌గా విషెస్ అందించాడు. పెరుగన్నంలోకి ఆవకాయ్ లా.. పాలకు డెవిడోఫ్ కాఫీలా.. వోడ్కాకి జింజిర్ ఆలేలా.. నా జీవితానికి నవ్వుల్లా.. నన్ను భరిస్తున్నందుకు థాంక్స్.. హ్యాపీ యానివర్సరీ సస్వతి అంటూ బ్రహ్మాజీ పోస్ట్ పెట్టాడు. ఇది నెట్టింట వైరల్‌గా మారింది. బ్రహ్మాజీ సరదా మనిషే కాదు సీరియస్ కూడా. కొన్ని సార్లు ఆయన చేస ట్వీట్స్ వివాదాలకి కూడా దారి తీస్తుంటాయి. రీసెంట్‌గా బౌన్సర్ల వ్యవస్థ మీద స్పందించిన బ్రహ్మాజీ తనదైన శైలిలో చురకలు అంటించాడు. అయితే గతంలో మాదిరిగా బ్రహ్మాజీ పెద్దగా సినిమాలు చేయడం లేదు. పుష్ప2 లో తనదైన నటనతో అలరించాడు. ఇక బ్రహ్మాజీ తనయుడు సంజయ్ కూడా ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇవ్వగా, ఆయన చిన్నా చితకా ప్రాజెక్టులతో ఓ గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ ఉన్నాడు.

# అమెజాన్ ప్రైమ్‌లోనూ యాడ్స్

ప్రముఖ ఓటిటి స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో యూజర్లకు షాక్ ఇవ్వబోతోంది. ప్రైమ్ వీడియోలో ఇకపై యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. వచ్చే నెల నుంచి సినిమాలు, షోల మధ్యలో ప్రకటనలు కనిపించనున్నాయి. ప్రకటనల్లేని వీడియో స్ట్రీమింగ్ సేవలు పొందాలంటే అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు యూజర్లకు ఇ-మెయిల్స్ పంపిస్తోంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారికి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ మధ్యలో ప్రస్తుతం ఎలాంటి యాడ్స్ కనిపించడం లేదు. జూన్ 17 నుంచి మాత్రం పరిమితి సంఖ్యలో యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. మెరుగైన కంటెంట్‌ను అందించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- అమెజాన్ యూజర్లకు పంపిన మెయిల్స్‌లో పేర్కొంది. సంప్రదాయ టీవీ ఛానెళ్లు, ఇతర మాధ్యమాల మాదిరిగా కాకుండా 'అర్థవంతమైన' యాడ్స్ మాత్రమే ప్రదర్శిస్తామని తెలిపింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్ షిప్ ధరలో ఎలాంటి మార్పులూ చేయడం లేదని పేర్కొంది.యాడ్ ఫ్రీ ఎక్స్‌పీరియన్స్ కోరుకునే వారి కోసం కొత్తగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్‌షిప్ ఉన్నవారు నెలవారీ రూ.129, ఏడాదికి రూ.699 చొప్పున యాడ్-ఆన్ ప్లాన్స్ తీసుకుంటే ఎలాంటి ప్రకటనలూ కనిపించవని తెలిపింది. జూన్ 17 నుంచి ఈ ప్యాక్స్ అందుబాటులోకి రానున్నాయని పేర్కొంది.




# కాలేజీ డేస్‌లోనే మహేశ్ బాబు తెలుసు: త్రిష



కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుతో త్రిష పరిచయయముందంట. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంటుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫేవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది.. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండేవారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది. ఆ టైం లో మేము యాక్టర్స్ అవుతామని ఊహించలేదు. అప్పుడు హాయ్, బాయ్ ఫ్రెండ్షిప్ మాత్రమే ఉండేది అని త్రిష పేర్కొంది. ఇక ఈ అమ్మడు చాలా రోజుల తర్వాత తెలుగులో చిరంజీవితో విశ్వంభర చేస్తుంది.




# నిర్మాణం పూర్తి చేసుకుంటున్న కూలీ

**- ముందు అనుకున్న స్టోరీ వేరన్న లోకేశ్ కనగరాజు**

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ' . నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. ఈ క్రమంలో దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. రజనీకాంత్‌కు తొలుత వేరే కథ చెప్పానని, అది ఆయనకు నచ్చినా అనుకోని కారణాలతో ఈ కథను పక్కన పెట్టినట్లు- తెలిపారు.రజనీకాంత్ సర్‌తో సినిమా చేయాలనుకున్నప్పుడు ఆయన్ను కలిసి ఒక కథ చెప్పాను. అయితే, అది కార్యరూపం దాల్చలేదు. దాదాపు రెండు నెలలకు పైగా ఆ స్క్రిప్ట్‌పై వర్క్ చేశాం. ఆ కథ, దాని నేపథ్యం రజనీ సర్‌కు బాగా నచ్చాయి. రెండు నెలల తర్వాత మళ్లీ ఆయన్ను కలిసినప్పుడు 'ఈ కథ వద్దు. మరొక స్టోరీ చేద్దాం' అని అన్నాను. అదే 'కూలీ'. రజనీ సర్‌కు ఆ స్టోరీ నచ్చినా నేను చేయకపోవడానికి ఒక కారణం ఉంది. నేను అనుకున్న పాయింట్ ఒక చోట పూర్తిగా డౌన్ అయిపోయినట్లు- అనిపించింది. దీంతో ఆ ప్రాజెక్ట్‌పై ఆసక్తి సన్నగిల్లిపోయింది. భవిష్యత్‌లో ఎప్పుడైనా కొత్త ఆలోచన వస్తే, ఆ కథను అందుకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్తా. అంతేకానీ, అదే కథను పట్టుకుని రజనీ సర్ విలువైన సమయాన్ని వృథా చేయటం నాకు ఇష్టం లేదని లోకేశ్ కనగరాజ్ చెప్పుకొచ్చారు. ఇక 'కూలీ' విషయానికొస్తే భారీ బడ్జెట్, భారీ తారాగణంతో లోకేశ్ దీన్ని తీర్చిదిద్దారు. ఐటమ్ సాంగ్‌లో పూజా హెగ్డే ఆడి పాడింది. ఆమిర్‌ఖాన్ కూడా అతిథి పాత్రలో తళుక్కున మెరవనున్నారు. ఆగస్టు 14న తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 'కూలీ'ని విడుదల చేయనున్నారు. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ మూవీ తీసుకొస్తున్నారు. రజనీకాంత్ ఇందులో కూలీ నెంబర్ 1421 గా దేవా పాత్రలో సందడి చేయనున్నారు. అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.

# జయం రవి,కెనిషాల మధ్య పెరిగిన బంధం

**● భార్య ఆర్తి కామెంట్స్‌కు కెనీషా ఘాటు జవాబు**

హీరో జయం రవి ఇంటి గురించి రోజుకో వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ముందు నుంచి సింగర్ కెనీషా ఫ్రాన్సిస్ కి జయం రవి కి మధ్య రిలేషన్ ఉన్నట్లు రూమర్స్ నడుస్తున్నాయి. రీసెంట్‌గా ఓ పెళ్లికి వీరిద్దరు జంటగా హాజరవడంతో మరోసారి కోలీవుడ్ లో పుకార్లు మరింత పుంజుకున్నాయి. ఈ ఫోటో క్షణాల్లోనే సోషల్ మీడియా మొత్తం వైరల్ అవ్వడంతో ఇది చూసిన జయం రవి భార్య ఆర్తి సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసింది. 'మాకు చట్టరిత్య ఇంకా విడాకులు అవ్వలేదు, విడాకులు వచ్చేవరకు నేను ఆర్తి రవినే,18 సంవత్సరాలు నాతో కలిసి ఉన్న వ్యక్తి నన్ను ఇంట్లో నుండి గెంటేసి, పిల్లలను కూడా పట్టించుకోకుండా, వారి అవసరాలకు కావలసిన డబ్బు కూడా ఇవ్వడం లేదు' అంటూ షాకింగ్ పోస్ట్ చేసింది. అయితే ఈ మాటలపై తాజాగా సింగర్ కెనీషా రివర్స్ పంచ్ ఇచ్చింది.. ఎవరికీ లొంగని ఒక మగాడు.. ఏ మహిళతో అయితే ఆనందం ఉంటుందో ఆ మహిళ దగ్గరే ఉంటాడు. ఆ మహిళకే మనసు ఇస్తాడు. మౌనంగా ఉంటున్నాను కదా అని నన్ను లైట్ తీసుకోకు.. నా మౌనమే నా బలం' అంటూ ఆర్తికి పరోక్షంగా కొటేషన్‌తో కౌంటర్ ఇచ్చింది. దీంతో సింగర్ కెనీషా పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. అంటే దీని అర్థం ఆర్తి దగ్గర ప్రశాంతత లేకపోవడం వల్లే కెనిషాకి జయం రవి దగ్గరై ఆమెకు మనసిచ్చాడని పూర్తిగా అర్థమవుతుంది అంటూ నెటిజన్ల కామెంట్లు పెడుతున్నారు.

